సాక్షి e-paper

Print Email Clip Article Image View

Rate This Article

# షేర్ల పేరుతో నిలువునా ముంచాడు

రాజమండ్రి దేవీచౌక్, న్యూస్‌లైన్ : షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పి తమను మునుకుట్ల నాగేశ్వర శ్రీనివాసరావు నిండా ముంచాడని రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు వాపోయారు. రాజమండ్రి ప్రధాన రైల్వే స్టేషన్‌లో గార్డుగా పనిచేసిన మునుకుట్ల నాగేశ్వరశ్రీనివాసరావు షేర్లలో పెట్టుబడి పెడితే రూ. లక్షకు ప్రతి నెలకు రూ. ఆరువేలు వస్తుందని నమ్మించాడని వారు పేర్కొన్నారు. అతని మాటలు నమ్మి రైల్వే ఉద్యోగులు, బయటివారు సుమారు 500 మంది తమ కష్టార్జితాన్ని అతని చేతుల్లో పెట్టారని రిటైర్డ్ సీనియర్ లోగో ఇనస్పెక్టర్ సుధీర్, ఎక్స్‌ప్రెస్ రిటైర్డ్ గార్డ్ ఎం.విశ్వనాధ్, ప్రైవేట్ ఉద్యోగి నాగార్జునసింగ్ గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వివరించారు. మొదటి రెండు మూడు నెలలు రాబడి బాగానే ఇచ్చేవాడని ఆ తర్వాత ముఖం చాటేశాడని చెప్పారు. దాంతో తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా టూ టౌన్ పోలీసులు నాగేశ్వర శ్రీనివాసరావును జైలుకు పంపారన్నారు. ఐతే శ్రీనివాసరావు బెయిల్‌పై బయటకు వచ్చి తమ సొమ్ములు ఇచ్చేస్తానని హామీ ఇచ్చాడని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి 4న డబ్బులు ఇచ్చేస్తానని చెప్పిన అతను ఇప్పటి వరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. ఈ ఆవేదనతో ఇప్పటి వరకూ పది మంది గుండె నొప్పితో మృతి చెందారని, కొందరి చదువు, ఇళ్ల నిర్మాణాలు, 22 మంది వివాహాలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ తీసుకుని తమ సొమ్ము ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.



మోసగించిన నాగేశ్వర శ్రీనివాసరావు